

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
శనివారం 28, జూన్ 2025 పేజీలు - 8

# కృష్ణా గోదావరి నది జలాలలో న్యాయం జరిగే అంత వరకు పోరాటం

- రైతుల సంక్షే మానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది
- ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా, నాణ్యతగా జరగాలని
- జాన్‌పహడ్, బెట్టెతండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పూర్తయితే పాలకవీడు మండలం సస్యశ్యామలం, సర్వతోముఖావృద్ధి
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః కృష్ణా , గోదావరి జలాల పంపకంలో గత పాలకుల అశ్రద్ధ వలన తెలంగాణ రైతాంగానికి అన్యాయం జరిగిందని దానిని సరిచేసేందుకు మేము పోరాడుతున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నియోజవకవర్గ పరిధిలోని పాలకవీడు మండలం జాన్‌పహడ్ గ్రామంలో కృష్ణానదిపై నిర్మిస్తున్న జవహర్ జాన్‌పహడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టెతండా గ్రామంలో మూసినదిపైన నిర్మిస్తున్న బెట్టెతండా స్కీం పనులను ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లతో కలసి మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ గత పాలకులు పదేళ్లు నిర్లక్ష్యం చేయడంతో కృష్ణా నదిలో 811 టీఎంసీలలో ఆంధ్రకు 599 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు వ్రాత పూర్వకంగా ఒప్పుకున్నారని కానీ మేము వచ్చాక నది పరివాహక ప్రాంతం, ఆయకట్టు, జనాభాను పరిగణలోకి తీసుకుని నీటి కేటాయింపులు చేయాలని పోరాడుతున్నామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మడిహట్టి వద్ద 38000 కోట్లతో డాక్టర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభిస్తే కమిషన్‌లకు కక్కుర్తి పడి లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం పేరుతో నిర్మిస్తే మూడేళ్లకే కూలిపోయిందని, అదే తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే 62000 కోట్ల రూపాయాలు మిగిలేవి అని వాటితో ఎస్‌ఎల్‌బీసీ, డిండి, పాలమూరు రంగారెడ్డి, భీమా,నెట్టెంపాడు, కోయిలసాగర్, దేవాదుల,సీతారామసాగర్, గౌరెల్లి లాంటి ప్రాజెక్టులు పూర్తయి నేడు తెలంగాణ సస్యశ్యామలం అయ్యేదని కానీ ఇరిగేషన్ శాఖపై వారు చేసిన తప్పదాల వలన నేడు మేము 16000 వేల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి 27,500 కోట్లు, సీతారామ ప్రాజెక్టు 10 వేల కోట్లు ఖర్చు చేసిన ఒక ఎకరం కొత్త ఆయకట్టులోకి తీసుకుని రాలేదన్నారు. మేము ప్రభుత్వం ఏర్పాటు చేశాక సిఎం, నేను నీటిపారుదలశాఖలో జరిగిన తప్పిదాలను ఒక్కొక్కటి సరిచేసుకుంటూ కాళేశ్వరం నీరు ఇవ్వకున్నా తెలంగాణలో ఖరీఫ్,రబీ సీజన్‌లలో కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని, ముందస్తుగా రైతులకు పెట్టుబడి కొరకు 9 రోజులలో 9వేల కోట్లు రైతుభరోసా కింద వేయడం జరిగిందని తెలిపారు. జవహర్ జాన్‌పహడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా, నాణ్యతగా పాటిస్తూ పూర్తి చేయాలని మంత్రి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులు చాలా నెమ్మదిగా జరగుతున్నాయని ఇప్పటికే మూడుసార్లు సందర్శించిన పనులలో పురోగతి లేదని కాంట్రాక్టర్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు జాన్‌పహడ్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను 302 కోట్ల రూపాయలతో నిర్మించడం జరుగుతుందని దీని ద్వారా అలింగాపురం,రాఘవాపురం, బొత్తలపాలెం, కోమటికుంట,మీగడంపాడు తండా, చెరువు తండా, హనుమాయగూడెం, పాలకవీడు, సజ్జాపురం,నాగిరెడ్డిగూడెం

మిగతా 3లో

# నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచుతా

- విద్య ద్వారానే సమాజం అభివృద్ధి
- నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు మౌలిక వసతుల కల్పన
- ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల టాపర్లకు గోల్డ్ మెడల్
- రూ.7.25 కోట్లతో జూనియర్ కళాశాల, రూ.4.65 కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలకు శంకుస్థాపన
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని, విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని రూ.7.25 కోట్లతో నూతన జూనియర్ కళాశాల, రూ.4.65 కోట్లతో నిర్మాణం చేయబడుతున్న డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్నత వర్గాల పిల్లలు ఉన్నత విద్యను ఎలా అభ్యసిస్తారో నిరుపేదల పిల్లలకు కూడా అదే విధంగా ఉన్నత విద్య అభ్యసించడానికి మౌలిక వసతులు కల్పించేందుకు జూనియర్, డిగ్రీ కళాశాలలకు నూతన భవనాలను మంజూరు చేయడం జరిగిందని

మిగతా 3లో

### కాలేజీ ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, మండల

# ఎడ్యుకేషన్ అధికారులు పని చేయాలి

### - కలెక్టర్ హనుమంతరావు



***భువనగిరి జిల్లా బ్యూరో***

2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్, కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువగా అడ్మిషన్లు అయ్యేలా చూడాలని, విద్యార్థిని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుకై, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషన్ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లడుతూ ప్రభుత్వము విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తునందున అదే దిశగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. పిల్లలకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మన విద్యా వ్యవస్థల్లో ఎలాంటి మార్పులు రావాలి, ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా ప్లాన్ చేసుకోవాలని దానికనుగుంగా బోధన చేయాలన్నారు. వారానికి ఒక్కసారి స్లిప్ టెస్ట్‌లు పెట్టాల న్నారు. పరీక్షల సమయానికి పిల్లలపై ఒత్తిడి పెట్టకుండా ఇప్పటి నుండే స్లిప్ టెస్ట్‌లు పెడుతూ వారు చదివే విధానాన్ని గమనిస్తూ

మిగతా 3లో

# స్థానిక ఎన్నికలు నిర్వహించమని అడిగే హక్కు బిజెపికి లేదు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : స్థానిక ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగే హక్కు బిజెపికి లేదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానిం చారు. శుక్రవారం ఆయన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో బీసీ భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి నియోజకవర్గ నాయకులు చేగొండి మురళి యాదవ్‌తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ 7న ఏర్పడిన తర్వాత కులగణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్‌తో ఆమోద ముద్ర వేయించి కేంద్రా నికి పంపితే అక్కడ బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న బిజెపి నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించమని అడిగేహక్కు ఎక్కడిది ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన అఖిలపక్ష బీసీ నాయకులను ప్రధాని వద్దకు తీసుకెళ్లేందుకు రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు ప్రత్యేక చొరవ చేయాలని, గత దశాబ్ద కాలంగా బీసీ కులగణన జరగకుండా మోకాలడ్డు పెట్టింది బిజెపి పార్టీయే అని ఈ దేశంలో బీసీలకు ప్రధాన శత్రువు బిజెపి పార్టీ అని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రంలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయిం చాయాలని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పలుమార్లు ఉద్యమించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును తక్షణమే ఆమోదించి, సకాలంలో తెలంగాణలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగేట్లుగా చొరవ చేయాలని, జూలై 14వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థలకు వెళ్లాలని డిమాండ్‌తో ధర్నాలు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు.


# శివాలయంలో చండీ హెూమం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని చండీ హెూమం ఆలయ పూజారులు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య గణపతి ఆరాధనతో హెూమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హెూమద్రవ్యాలు సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. ఈ హవనంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జూలై 30వ తేది వరకు విచారణ పూర్తి చేసి రైతుల సమస్యలు పరిష్కరించే దిశగా వేగవంతం చేయాలని మండల తహసీల్దార్ శేషగిరిరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# ఐద్వా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో సభ్యత్వ క్యాంపియన్

**- బట్టుపల్లి అనురాధ**



**భువనగిరి జిల్లా బ్యూరో**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమ భువనగిరి పట్టణం లోనీ వంజర వాడలో క్యాంపియన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వాజిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళనలు నిర్వహించుటకు ప్రజావేదికను ఏర్పాటు చేయడానికి సభ్యత్వ నమోదు చేయాలని అన్నారు. మహిళలకు, బాలికలకు పౌష్టిక ఆహారం అందకపోవడం వలన దేశంలో రక్తహీనతకు గురవుతున్నారని అన్నారు. పౌష్టిక ఆహారం అందించుటకు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని అన్నారు. దేశంలో మహిళల పై, చిన్నారులపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. చదువుకున్న మహిళలకు ఉపాధి కల్పించాలని అన్నారు. మద్యం, మత్తు పదార్థాల వలన యువత పెడదారి పడుతుందని తెలిపారు. మద్యం వలన అనేక అగత్యాలు జరుగుతున్నాయని సోషల్ మీడియా ప్రభావం విచ్చలవిడిగా వస్తున్న దృశ్యాలు సీరియల్స్, అశ్లీల సినిమాలతో మహిళలపై ప్రభావం పడి వారికి రక్షణ కరువైందని వీటిని ప్రభుత్వాలు నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు మాయ రాణి, శ్రావణి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న ధర్మ కాంటను ప్రారంభించిన మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్



చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రంలోని పడమటితాళ్ళ × రోడ్‌లో నిర్మించిన పందుల సత్యం గౌడ్‌కి చెందిన రైతన్న ధర్మ కాంటను మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. 80 టన్నుల వరకు తూకం లెక్కించగలిగే ఈ వేబిడ్జ్‌ని ప్రజలు, రైతులు, వినియోగదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం వచ్చిన అతిథులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాదగోని శ్రీనివాస్ గౌడ్, పిల్లి రామరాజు యాదవ్, పోతెపాక సాంబయ్య, దూడల బిక్షం గౌడ్, కోమటి వీరేశం, మంచుకొండ చిన్న బిక్షమయ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మాజీ సర్పంచ్ మేకల వెంకన్న, బిఆర్ఎస్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, బొడ్డు సతీష్, నాగిళ్ళ నర్సింహ్మ, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా నాయకులు బొబ్బల మనోహర్ రెడ్డి, సముద్రాల వెంకన్న, బోడ ఆంజనేయులు, బొడిగ అశోక్ గౌడ్, నకిరెకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్ రెడ్డి, దిండు భాస్కర్, అన్నెపర్తి యాదగిరి, పులకరం బిక్షం, ఈశ్వర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కలిమికొండ జనార్ధన్, కారింగు రామ్మూర్తి, గౌడ సంఘం అధ్యక్షులు బీమనపల్లి శేఖర్, పందుల వెంకన్న, ఆంజనేయులు, సోమ శంకర్, భూతరాజు స్వామి, దోటి శివ, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, బంధువులు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో జోరుగా అక్రమ ఇసుక దందా



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్రగూడూర్ బిక్కేరు వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో జోరుగా ఇసుక దందా. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇంటి యజమాని సంబంధిత ఎమ్మార్వోకి నాకు ఇన్ని ట్రిప్పుల ఇసుక అవసరం ఉందని ఎమ్మార్వోకి దరఖాస్తు చేసుకుంటే వారు ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటదో వారు లిఖితపూర్వకంగా రాయించి సదరు వ్యక్తికి ఇస్తారు కానీ ఇక్కడ అలా జరగట్లేదు. ఇక్కడ ట్రాక్టర్ యజమానులే తహసీల్దార్, ఆర్ఐ దగ్గర పర్మిషన్ తీసుకోని ఐదు ట్రిప్పులకు పర్మిషన్ ఇస్తే 10 ట్రిప్పుల వరకు కొడుతున్నారు. అధికారులకు చరవాణి ద్వారా ఫోన్ చేసి చెప్పిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకే ఇసుక తీయడానికి తహసీల్దార్ ఇచ్చిన పర్మిషన్ లేటర్‌లో ఉన్నది అయినా ఇసుక మాఫియా సమయపాలన పాటించకుండా ఉదయం 7 గంటల నుండి ఇసుక తీయడం ప్రారంభించి సాయంత్రం 7 గంటల వరకు ఇసుకను అక్రమంగా తరలిస్తూనే ఉంటారు. ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్న అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడరు. దీనిపై అధికారులు కలగజేసుకోని ఈ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోని చిర్రగూడూర్ గ్రామానికి న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. రానున్న రోజుల్లో బిక్కేరు వాగు నుండి ఇసుక తీయడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉంది కనుక తాగునీరుకు సాగునీరుకు రానున్న రోజులలో నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ గ్రామ ప్రజలు మండలంలోని ఇసుక వనరులు ఉన్న గ్రామాలు 14 ఉన్న చిర్రగూడూర్ గ్రామానికి ఎందుకు పర్మిషన్ ఇస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడి టీచర్స్,హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ రవికి సిఐటియూ నాయకులు అంగన్‌వాడి టీచర్లు కలసి సమ్మె నోటీస్‌ను అందచేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలను బలహీనపర్చుడం కోసమే పిఎం శ్రీ పథకాన్ని తీసుకవచ్చారని,ఐసిడిఎస్‌కు వస్తున్న నిధులను దారి మళ్లించి పిఎంశ్రీకి ఖర్చు చేస్తున్నారన్నారు. కార్యక్ర మంలో అంగన్‌వాడి టీచర్స్ యూనియన్ నాయకులు సంతోషి,నాగమణి పాల్గొన్నారు.

### ప్రభుత్వం మంజూరు చేసిన

# ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ సర్పంచ్ సురిగి చలపతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎలగలగూడెం మాజీ సర్పంచ్ సురిగి చలపతి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎలగలగూడెం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తీర్పారి కేతమ్మ, తీర్పార్ కృష్ణయ్య ల ఇండ్లకు శంకుస్థాపన చేసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నిర్దేశత గడువు లోపల ఇల్లు మంజూరు అయిన ప్రతి లబ్ధిదారుడు ప్రారంభించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారు వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాసం, పంచాయతీ కార్యదర్శి కే.అనిత, కొమ్ము ప్రభాకర్,తీర్పారి రామచంద్రం, కొమ్ము యాదయ్య, తీర్పారి యాదయ్య, తీర్పారి స్వామి, తీర్పారి అంజయ్య, తదితరులు ఉన్నారు.

# దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండలంలోని అనిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నెని కోటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిరెడ్డి వెంకట్ రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, గడ్డం మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ అధికారులు పని చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉండాలి అన్నారు. విద్యార్థుల కు స్పెషల్ క్లాసులు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఇప్పటి నుండే అభ్యాస దీపిక ఇవ్వాలని కోరారు. ప్రతి రోజు ప్రేయర్‌లో వ్యక్తిగత శుభ్రత, డ్రగ్స్ పై విద్యార్థి నీ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల విషయంలో వీక్‌గా ఉన్న పిల్లలకు హెల్త్ చెకప్‌లు చేయించాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులతో మొక్కలు నాటించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యా ర్థిని, విద్యార్థులకు 200 సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషన్ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# సుబ్బారావును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన ఈడ్పుగంటి సుబ్బారావును శుక్రవారం మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అపనంతరం వారు మాట్లాడుతూ సుబ్బారావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర గాని నాగన్నగౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్,మాజీ జడ్‌పిటి అరుణసైదులు,మాజీ సర్పంచ్‌లు సక్రూనాయక్, బోగాల పిచ్చిరెడ్డి,బాల,గోవిందునాయక్,చిలక గురవయ్య,సక్రియనాయక్,గంగసాని యల్లారెడ్డి, కృష్ణ,రామ్మూర్తి,రమేష్ పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచుతా

(మొదటిపేజీ తరువాయి)

అందుకు గాను రూ.11.90 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి అన్నారు. ప్రపంచంలో విద్య కంటే గొప్ప విషయం మరొకటి లేదని అందుకుగాను తనవంతుగా కృషి చేస్తానని, నియోజకవర్గంలోని కళాశాలలు, పాఠశాలలకు ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని, పిల్లలకు సరియైన విద్య అందిస్తే వారి జీవితంలో వెలుగు నింపి వారి జీవితానికి తోడు కల్పించినవారమవుతామని అన్నారు. డిగ్రీ, జూనియర్ కళాశాలలకు ఆరులక్షలతో కంప్యూటర్లు,ప్రింటర్లు అందించడం జరిగిందన్నారు. మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అందుకు గాను భవనాలకు మరమ్మత్తులు జరిపిస్తానని, జంబో ఫ్యాన్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు మంజూరు చేపిస్తానని అలాగే మంచినీటి సదుపాయం కల్పకు కొత్త ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేపిస్తానని ఆయన అన్నారు. నేను కళాశాలలో చదువుకోలేదని అలాంటి కళాశాల జీవితం అనుభవించాలని నాకు ఎప్పటి నుంచో కోరిక ఉండేదని 16 సంవత్సరాలకు మిలటరీలో చేరి మిలటరీ స్కూల్లో గ్రాడ్యుయేట్ పూర్తి చేశానని ఆ తరువాత యుద్ధ విమానాల పైలెట్ శిక్షణ తీసుకుని చైనా,పాకిస్థాన్ బోర్డర్‌లో పనిచేసే మిగ్ 21,23 యుద్ధ విమానాలు నడిపానని మంత్రి అన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలో టాపర్ విద్యార్థులకు తన వ్యక్తిగత నిధుల నుండి గోల్డ్ మెడల్ అందిస్తానని అందుకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదవి హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని విద్యలో ముందు ఉంచాలన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు రాబోవు కాలంలో మరిన్ని అందిస్తానని పేదలకు సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కృషి వలన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నూటికి నూరుశాతం అమలు చేస్తున్నామని అందుకు కృషి మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఈడబ్ల్యూ ఐడిసి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రమేష్, జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు, మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ రహనభేగం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా గోదావరి నది జలాలలో న్యాయం జరిగే అంత వరకు పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

గ్రామాలలోని 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. డిజైన్‌లో ఏమైనా మార్పులుంటే సిడివో సిఈ ద్వారా చేసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పైపులైన్ పనులు ఒకేసారి నిర్మించి త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకునిరావాలని సూచించారు. అనంతరం రూ.33.83 కోట్లతో నిర్మించే బెట్టెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజె క్టు పనులు పరిశీలించారు.ఈ ప్రాజెక్టు ద్వారా బెట్టెతండా సజ్జాపురం,పాడియాతండాల గిరిజన రైతులకు చెందిన 2041 ఎకరాల ఆయకట్టు సాగులోకి రావడం జరగుతుందని తెలిపారు.అలాగే మూసి నదీలో నీరు ఉండేలా రూ.10.50 కోట్లతో చెక్‌డ్యాం నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు వేగవంతంగా, నాణ్యతగా పాటిస్తూ పూర్తిచేసి సెప్టెంబర్ నాటికి నీరు అందించాలని కాంట్రాక్టర్,అధికారులను ఆదేశించారు. జాన్‌పహడ్, బెట్టెతండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తయితే పాలకవీడు మండలం సస్యశ్యాలమం, సర్వతోముఖావృద్ధి చెందుతుందని ఈ సంద ర్భంగా మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, సిడిఓసి,ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ సీఈ రమేష్‌బాబు, ఎస్‌ఐఈ శివ, ధర్మతేజ, డిఈ నవికాంత్, హరికిషోర్, ఏఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, హన్మంతరావ్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారగోని అంజయ్యను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జై భీమ్ జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ గంగరాజు మాట్లాడుతూ అడ్డగూడూరు మండలంలోని ధర్మారం చెరువులో మట్టి తీస్తే నీకేం పని నారగోని అంజయ్య అంటూ ఫైర్ అయిన గంగరాజు ధర్మారం గ్రామ ప్రజల అందరి తీర్మానం తోటే చెరువులో పూడిక తీయడం జరిగింది దానిని కావాలని పని కట్టుకోని ఎమ్మెల్యే మందుల సామెల్‌ని బదనాం చేయడానికి నారగోని అంజయ్య గౌడ్ కంకణం కట్టుకున్నాడని ఇలాంటి నాయకున్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఇంకోసారి ఎమ్మెల్యేను గాని పార్టీ కార్యకర్తలను గాని కించపరిచినట్లు ఏవిధమైన సోషల్ మీడియాలో వాయిస్ మెసేజ్‌తో రెచ్చగొడితే సహించేది లేదని ఘాటుగా విమర్శించారు. ఇలాంటి వ్యక్తులు చేయబట్టి పార్టీకి రానున్న రోజుల్లో నష్టం జరిగే అవకాశం ఉంది కనుక ఇలాంటి వ్యక్తిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, యాదగిరి, డప్పు వెంకన్న, నాగన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30 వరకు సన్నబియ్యం పంపిణీ : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు, లబ్ధిదారులకు ప్రస్తుతం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం జూన్ మాసంతో పాటు జులై, ఆగష్టు నెలలకు గాను మూడు మాసముల సన్నబియ్యం పంపిణీ జూన్ 30వ తారీఖు చివరి రోజని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బియ్యం పంపిణీ విషయంలో తదుపరి ఎలాంటి పొడగింపు ఉత్తర్వులు లేనందున డీలర్లు అందరూ మీ మీ గ్రామాలలోని లబ్ధిదారులకు తెలియజేయాలని, అదేవిధంగా లబ్ధిదారులు కూడా మీకు రావల్సిన మూడు మాసమున సన్నబియ్యం ఈనెల అనగా 30.06.2025 వరకు సంబంధిత డీలర్ షాపులో తీసుకోవాలని కోరారు.

# ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలంపాట

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: పలు కేసులలో సీజ్ చేయబడిన 23 వాహనాలకు శుక్రవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరిగింది.ఈ వేలంపాటలో ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.1.82 లక్షలు ఉండగా, జీఎస్టీతో కలుపుకుని రూ.3.6లక్షలు ప్రభుత్వానికి చలానా రూపంలో వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి,ఎక్సైజ్ ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



### అక్టోబర్ నాటికి రెడ్లకుంట

# లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు పూర్తి చేయాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కలెక్టర్‌తో కలిసి

### లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలన



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలంలోని రెడ్ల కుంట గ్రామం వద్ద పాలేరు వాగు నుండి ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌తో కలిసి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎక్కువ మిషనరీని ఎక్కువమంది సిబ్బందిని ఏర్పాటు చేసి పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఈ రమేష్ బాబు డిఈ  శివ సూర్య తేజ, సత్యనారాయణ పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, తుమాటి వరప్రసాద్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, తుమాటి నాగిరెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వహీద్‌తో పాటు పలు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ

*భువనగిరి జిల్లా బ్యూరో*



తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : ఎలాంటి అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాల యాజమాన్యలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ చిట్యాల పట్టణ శాఖ కార్యదర్శి కొంపెల్లి సూర్య అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో గ్రీన్ గ్రూప్ పాఠశాల లోగోలతో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను హెచ్.పీ గ్యాస్ ప్రక్కన అమ్ముతున్న వారిపై మున్సిపల్ శాఖ  చర్యలు తీసుకోవాలని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు వంగూరు గణేష్, శివ, పుల్లెముల గణేష్, సందీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు సంజయ్ దాస్ గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనుకు ఫిర్యాదు చేశారు. బార్ అండ్ రెస్టారెంట్లో వినియోగదారులకు ఇచ్చే ఆహార పదార్థాలు నాణ్యత లేవని, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు వాడుతున్నారని, ఆహార పదార్థాలు సరైన పరిణామాల్లో ఇవ్వడం లేరని అధిక ధరలు వసూలు చేస్తున్నారని, మూత్రశాల నిర్వహణ సరిగ్గా లేదని, పార్కింగ్ కూడా సరిగా లేదని నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న కనకదుర్గ బార్ పై చర్యలు తీసుకోవాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్‌కు సంజయ్ దాస్ గౌడ్ పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, బిజెపి జిల్లా మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కన్నెబోయిన మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# వెలిమినేడు పాల సంఘంలో ఇద్దరు డైరెక్టర్ల ఏకగ్రీవ ఎన్నిక



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు పాల సంఘం ఎన్నికల్లో నూతనంగా ఇద్దరు డైరెక్టర్లను ఎన్నుకున్నారు. శుక్రవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో కొంపల్లి వెంకటేష్ గౌడ్ నోముల కలమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ సీనియర్ నాయకులు అద్దెల లింగారెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘు మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి నరసింహ సామిడి మోహన్ రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు పెంపుదలపై కౌలు రైతులతో సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని బూరుగడ్డలోని శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహా వేణుగోపాలస్వామి దేవాలయ నందు ఈ నెల 28వ తేదీన దేవాలయ వ్యవసాయ భూములు సేద్యం చేయుచున్న  కౌలు రైతులతో కౌలు పెంపుదల గురించి సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్‌రావు,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు  శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి నల్లగొండ  జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్, ఆర్డీవో, తహసీల్దార్‌లు పాల్గొనన్నుట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### పది సంవత్సరాల

### బీఆర్ఎస్ హాయంలో అభివృద్ధి శూన్యం

### బీబీనగర్ పెద్ద చెరువును మిని ట్యాంక్‌బండి చేస్తాం

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి






బీబీనగర్,మేజర్,న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు.బీబీనగర్ మండల వ్యాప్తంగా 16కోట్ల8లక్షల హెచ్ఎండీఏ నిధులతో నిర్మించబోయే వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభ అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే దేశ భవిష్యత్తు ఉందని కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదని చెప్పింది చెప్పినట్లు చేస్తామని తెలిపారు.ప్రజా పాలనలో ప్రతీ హామీని అమలు చేస్తామని అన్నారు.10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ హాయంలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతీ పేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేసిందని అన్నారు.రైతుల సంక్షేమం కోసం 9 రోజుల్లోనే 9వేల కోట్లకు పైగా రైతుల ఖాతలో రైతు బంధు వేసిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో ఎండ్ల నుండి సొంతింటి కల కోసం ఎదురు చూస్తున్న పేదల కల సాకారం చేసిన ఘనత ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు పూర్తి కాకముందే అనేక హామీలు అమలు చేసుకుంటూ ఆర్థిక స్థితిగతులు ఎన్ని ఉన్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న మూసీ నది బ్రిడ్జిలకు నిధులు కేటాయించి పూర్తి చేస్తామని తెలిపారు.బునాదిగాని కాల్వ కోసం 500వందల కోట్లు మంజూరు చేయించామని మరమ్మతుల పనులు సాగుతున్నాయని అన్నారు. హైదరాబాద్‌కు అతి దగ్గరలో ఉన్న బీబీనగర్ చెరువును సుందరీకరణ చేసి మిని ట్యాంక్‌బండిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,పీఏసీఎస్ డైరెక్టర్‌లు పంజాల సత్తయ్య గౌడ్,చింతల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్,మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీన్, సామల వేణు,రఘు,లింగేష్,నరేష్,శ్రీనివాస్,నాయకులు సందిగారి బస్వయ్య,గడ్డం బాల్ రెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్, దండెం ప్రభాకర్,తూపల్లి కొండల్ రెడ్డి,కాసుల రఘునందన్ గౌడ్,ఎండి మోయిన్, తుమ్మల నర్సింహా రెడ్డి, దూడల మధు,సామల ప్రవీన్ రెడ్డి, యూత్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, ఉప్పలాంచి శ్రీకాంత్, సోమ శివకుమార్, రామసాని నివాస్ రెడ్డి, బుయ్య సంతోష్ గౌడ్, రాళ్లబండి మహేష్ గౌడ్, ఎండి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల్లో చండూర్ ఎస్ఐ వెంకన్న అత్యుత్సాహం

## న్యాయం కోసం వస్తే ఫిర్యాదు దారుని పై దాడి

## బూతులు తిడుతూ బూటు కాలుతో తన్నాడని బాధితుడు ఆవేదన





చండూరు, మేజర్‌న్యూస్ : భూ వివాదాలు సివిల్ తాగాదాలల్లో జోక్యం చేసుకొని బాధితులకు ఇబ్బందులకు గురి చేయొద్దని అనేక రకాలుగా పోలీస్ ఉన్నతధికారులు ఆదేశించినప్పటికీ పోలీస్ శాఖ కొందరిలో మార్పు రావడంలేదని అన్నదమ్ముల్ల మధ్య భూ సమస్యను సీరియస్‌గా తీసు కుని ఎస్ఐ అత్యుత్సాహం ప్రవర్తించి న్యాయం కోసం పోలీస్ స్టేషనకు వచ్చిన బాధితున్ని నల్లగొండ జిల్లా చండూరు మండల ఎస్ఐ నర్సింగ్ వెంకన్న బండ బూతులు తిడుతూ తనను చితకబాదాడని మండల పరిధిలోని తాస్కాని గూడెం గ్రామానికి చెందిన ఆవుల వెంకన్న ఆవేదన వ్యక్తం చేసాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత నెల 23వ తేదీన తన పొలం పక్క వారితో గెట్టు పంచాయతీ గురించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ అవతలి వర్గం వారితో పాటు కొందరు గ్రామ పెద్ద మనుషులను పిలిపించి సమస్య పరిష్కరించు కోమని సూచించాడన్నారు. కానీ అవతలి వర్గం వారు పెద్ద మనుషులు చెప్పిన పరిష్కారానికి ఒప్పుకోలేదన్నారు. తిరిగి నన్ను గురువారం స్టేషనకు పిలిచి సమస్య గురించి అడిగితె వారు వినటం లేదని చెప్పగా వాళ్ళు ఎందుకు వింటారు అంటూ నన్ను బూతులు తిడుతూ తలపై బలంగా గుద్దుతూ దాడి చేసాడని ఆరోపించాడు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నట్లు అతను తెలిపాడు. సివిల్ మ్యాటర్‌లో జోక్యం చేసుకుని వేధింపులకు గురిచేస్తున్న ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

# రాష్ట్ర నాయకత్వానికి సలహా ఇచ్చే నాయకుని పై తప్పుడు ఆరోపణలు చేయవద్దు




హాలియా, మేజర్‌న్యూస్ : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ రాష్ట్ర నాయకత్వానికి సలహా ఇచ్చే నాయకుల పై తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదని, విషయ పరిజ్ఞానం పెంచుకొని మాట్లాడితే బాగుంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం హాలియా మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పై చేసిన అసందర్భ అసత్య ఆరోపణలు సరికావని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒక రౌడీల వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భగత్ ఆరోపించడం ఆయనకు విషయ పరిజ్ఞానం ఏమేర ముందు స్పష్టమవుతుందని చెప్పారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తండ్రి మాజీ మంత్రి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఈరోజు రాష్ట్రానికి ఒక సలహాదారుగా ఉపయోగపడుతున్నారని అలాంటి వ్యక్తి తన కొడుకుకి సలహాలు ఇవ్వడం తప్పు కాదని వివరించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందంటే కేవలం జానారెడ్డితోనే సాధ్యమైందని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఆశ పెట్టి ప్రజలని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అర్హత లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్న ఘనత తమదని చెప్పారు. తండ్రి చనిపోతే ఎమ్మెల్యేగా అవకాశం వచ్చిన భగత్ కి నాగార్జునసాగర్ నియోజకవర్గంపై కించిత్తు కూడా అవగాహనలేదని ఆరోపించారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అందించగలరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఇది గుర్తుంచుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కాకునూరు నారాయణ గౌడ్, మాజీ జిల్లా యువ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, ఎడవల్లి నరేందర్ రెడ్డి, వెంపటి శ్రీనివాస్, మజాహార్, నకిరేకంటి సైదులు, పాండు నాయక్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

## నార్కట్‌పల్లి సిఐ కె.నాగరాజు




చిట్యాల, మేజర్‌న్యూస్ : యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని నార్కట్పల్లి సిఐ కె.నాగరాజు అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం పుర ప్రముఖులతో అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉండటానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించి నిర్ణయాలు చేశామని సిఐ నాగరాజు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌ల్లో పట్టుబడిన వారిపై, వాహనాలు నడిపే మైనర్లపై, అర్ధరాత్రి అకారణంగా రోడ్లపై తిరిగే వారిపై, గంజాయి అమ్మే వారిపై, గంజాయి సేవించే వారిపై, స్కూల్లో, కాలేజీల్లో మైనర్లను ప్రేమ పేరుతో మభ్య పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ కృష్ణ నాయక్, డబ్ల్యు పిఎస్ఐ నసీమా, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని ఆంజనేయులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొన్నం లక్ష్మయ్య, బిజెపి నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, గుండాల నరేష్, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి విరుద్ధంగా అనుమతి లేకుండా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న

# నారాయణ స్కూల్ బుక్స్‌ను సీజ్ చేసిన ఎంఈఓ




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో ఎలాంటి పర్మిషన్ లేకుండా నారాయణ స్కూల్ పాఠశాల ఆవరణంలో అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు నోట్బుక్స్ ఇష్టానుసారంగా వేలాది రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారని తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ఆ పాఠశాలకు చేరుకొని పాఠ్యపుస్తకాలను గదిలో ఇష్టానుసారంగా అమ్ముతున్నారని చెప్పే ఆ గదిలో ఉన్న పాఠ్యపుస్తకాలు అన్నిటిని బయటకు తీసి స్కూల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. వెంటనే స్థానిక ఎంఈఓ బాలు నాయక్‌కి సమాచారం ఇవ్వగా నారాయణ స్కూల్ పాఠశాల పాఠ్యపుస్తకాలను సీజ్ చేయడం జరిగింది. ఒకపక్క విద్య హక్కు చట్టం అమలు చేయాలని చెప్తున్నా కూడా ఈ ప్రభుత్వాలు ఈ పాలకవర్గాలు పట్టించుకోని పరిస్థితి ఉంది విద్య మొత్తం వ్యాపారం చేస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు ఇంకా ఈ మిర్యాలగూడ ప్రాంతంలో అనేక చోట్ల పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని సమాచారం ఉంది తక్షణమే ఎంఈఓ చొరవ తీసుకొని వాటిని కూడా సీజ్ చేయవలసిందిగా ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ మోహన్ సాయి చరణ్ తరుణ్ పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య సర్వసభ్య సమావేశం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం శ్రీ వైష్ణవ సేవా సంఘం ఎన్నికలు నిర్ణయించిన సందర్భంగా ఫోరం సభ్యులు యాభై శాతం హాజరు కానందున ఎలక్షన్లు అడహక్ పద్ధతి ద్వారా నూతన కార్యవర్గంను త్రిసభ్య కమిటీ సభ్యులు కాండూరి వెంకటాచార్యులు, జగన్మోహనాచార్యులు, వానమామలై నరసింహాచారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంను ఎన్నుకోవటం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షులు: డాక్టర్ సంపన్ముడు నరసింహాచార్యులు అధ్యక్షులు : కారంపూడి నరసింహా చార్యులు ఉపాధ్యక్షులు : ముడుంబై గిరిధరాచార్య, ప్రధాన కార్యదర్శి : పుంద్రకొండ కిరణ్ కుమారాచార్యులు కోశాధికారి : మంగళగిరి చాలామాచార్య, సంయుక్త కార్యదర్శి మరింగంటి సంతోష్ కుమారచార్యలను ఎన్నుకోవటం జరిగినది. నూతన కార్యవర్గం వచ్చే నెల జులై 21వ తేదీన తిరిగి సమావేశమై భవిష్యత్ కార్యాచరణ తీర్మానించినారు. నేటి సమావేశం నందు శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య 20 సంవత్సరాల నుండి నిర్వర్తించిన పనులను చర్చించి భవిష్యత్‌లో నిర్వర్తించవలసిన కార్యకలాపాలను చర్చించారు.

# అందర్-బహార్ పేకాట పై పోలీసుల దాడి

## – 7 మందికి అరెస్ట్, పరారీలో ముగ్గురు

హాలియా, మేజర్‌న్యూస్ : పాలెం గ్రామం పరిసరాల్లో డంపింగ్ యార్డ్ వద్ద అందర్–బహార్ పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో, హాలియ ఎస్ఐ బి.సాయి ప్రశాంత్ సిబ్బందితో కలిసి 27-06-2025న 15:30గం.కు దాడి చేసి, (7) మందిని పట్టుకుని రూ.1950/–, 52 పేకలు, 5 మొబైల్ ఫోన్లు, 5 బైకులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా (3) మంది పరారీలో ఉన్నారు. అరెస్టు అయిన నిందితులు కల్వాని రామకృష్ణ, మోసంగి కృష్ణయ్య, కట్నం శేఖర్, కట్నం నాగేందర్, బురుగు అశోక్ కుమార్, గుమ్మడవెల్లి సాయిదులు, బొడ్డుపల్లి సత్యనారాయణ, పరారీలో ఉన్న నిందితులు రొయ్య మహేంద్ర, కట్నం వెంకటయ్య, కట్నం రాజు. ఈ ఘటనపై సుయోమోటోగా తెలంగాణ గేమింగ్ చట్టం 1974 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

సూర్య



# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో కోదాడ నియోజకవర్గం దూసుకుపోతోంది


- మంత్రి ఉత్తమ్ సహకారంతో 18 నెలల్లోని 1.906 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలు
- అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజా సమస్యలకే ప్రాధాన్యత
- సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక పైసా లంచం ఇవ్వద్దు
- పథకాల అమలులో నిజమైన లబ్ధిదారుల ఎంపికపై తానే స్వయంగా పర్యవేక్షణ
- అయినా అన్ హరులకు లబ్ధి చేకూర్చితే బాధ్యులపై కఠిన చర్యలు
- రైతుబంధు ద్వారా నియోజకవర్గంలో 50 కోట్లు రైతుల ఖాతాలో జమ
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, పేద ప్రజల పక్షపాతి
- మంచి పనులు చేస్తేనే ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారు
- పైలెట్ గ్రామాలలో 940 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి
- అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించకుంటే గుత్తేదారులను బ్లాక్ లిస్టులో పెట్టిస్తా
- ప్రభుత్వంతో పాటు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యేగా తాను చేస్తున్న మంచి పనులను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పత్రికలకు ఉంది
- విలేకరులతో ఇష్టా గోష్టిలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



విలేకరులతో ఇష్ట గోష్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ సహకారంతో, ఎమ్మెల్యేగా తన ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అమలుతోపాటు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో కోదాడ నియోజకవర్గం దూసుకుపోతుందని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలల అయిన సందర్భంగా శుక్రవారం క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఇష్టా గోస్టిలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోని నియోజకవర్గంలో 1, 906 కోట్ల 50 లక్షలతో అభివృద్ధి పనులతోపాటు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజా సమస్యలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ పథకాల లబ్ధిదారులు మధ్యవర్తులను నమ్మి ఎవరికి ఒక పైసా ఇవ్వవద్దని, పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులకు అందెందుకు తానే స్వయంగా వారి దరఖాస్తులను పర్యవేక్షిస్తున్నానని, అయినను ఎవరైనా అధికారులు కానీ నాయకులు కానీ తనకు తప్పుడు సమాచారం ఇచ్చి అర్హులకు పథకాలు అందకుండా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, పేదల పక్షపాతి అని అన్నారు. ఇచ్చిన హామీలను ఒకటి ఒకటిగా అమలు చేస్తూ, సంక్షేమ పథకాలను అందరికీ ఒకేసారి అందడం సాధ్యపడదని విడతల వారీగా అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. మంచి పనులు చేస్తేనే ప్రజలు మళ్ళీ గెలిపిస్తారని, అదే విధానంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతలు లోపిస్తే సంబంధిత గుత్తేదారుల పై, అధికారులపై చర్యలు తీసుకుంటామని, ఎక్కడ అవినీతి జరుగుతున్న, అర్హులకు అన్యాయం జరుగుతున్న తనకు ఎవరు సమాచారం ఇచ్చిన వారి పేర్లు గుట్టుగా ఉంచి, బాధ్యులకు తానేంటో చూపిస్తానని హెచ్చరించారు. కోదాడ ఆర్టీసీ బస్టాండు పునర్నిర్మాణంలో రాష్ట్రంలోని మంచి మోడల్‌గా నిర్మించేం దుకు తానే స్వయంగా ప్లాన్ పర్యవేక్షణ చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేసిందని, అందులో భాగంగా నియోజకవర్గంలోని మండలానికి ఒక పైలెట్ గ్రామాలలో 940 ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తికా వచ్చిందని తెలిపారు. అవి నీతికి తావు లేకుండా పథకాలను ప్రజలకు అందించడమే తన లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇరిగేషన్ శాఖకు 66 కోట్ల 49 లక్షలు, ఆర్ అండ్ బి పనులకు 279 కోట్ల 40 లక్షలు, డిఎంఎఫ్‌టి పనులకు 42 కోట్ల 71 లక్ష, పిఆర్‌సిసిఆర్, ఎంఆర్ఆర్, ఎస్‌టిఎస్‌డిఎఫ్ పనులకు 159 కోట్ల 2 లక్షలు, హెల్త్ సెంటర్లకు 6 కోట్ల 8 లక్షలు, సిఎస్ఆర్ పనులకు 96 లక్షలు, వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు 9 లక్షలు, ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ ద్వారా 71 కోట్ల 8 లక్షలు, అమ్మ ఆదర్శ పథకాల ద్వారా 5 కోట్ల 69 లక్షలు, మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా 2 కోట్ల 75 లక్షలు, ఇంట్రిగేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు 350 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు 470 కోట్లు, రైతు భరోసాకు కింద 49 కోట్ల 27 లక్షలు, రైతు బీమా ద్వారా 16 కోట్ల 15 లక్షలు, రుణమాఫీ ద్వారా 211 కోట్ల 17 లక్షలు, 100 పడకల ఆసుపత్రికి 26 కోట్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో సిటి స్కాన్ మిషన్‌కు 3 కోట్ల 14 లక్షలు, నూతన బస్టాండ్ నిర్మాణానికి 16 కోట్ల 89 లక్షలు, మిషన్ భగీరథకు 8 కోట్ల 12 లక్షలు, గృహ జ్యోతి పథకానికి 23 కోట్ల 45 లక్షలు, సబ్ స్టేషన్ లకు 9 కోట్ల 56 లక్షలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల రిపేర్ కు 15 కోట్ల 96 లక్షలు, ప్రభుత్వ ఆసుపత్రి మైనర్ మరమ్మత్తు పనులకు 29 లక్షలు, ఎస్‌డిఎఫ్ పనులకు 11 కోట్ల 49 లక్షలు, మున్సిపాలిటీకి 45 కోట్ల 8 లక్షలు, పెద్ద చెరువును టూరిజంగా మార్చేందుకు 5 కోట్లు, సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా 8 కోట్ల రెండు లక్షలు కలిపి మొత్తం ఇప్పటి దాకా 1, 906 కోట్ల ఐదు లక్షలు మంజూరు చేయబడి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన నియోజకవర్గంలో అమలవుతున్న పథకాలు అభివృద్ధిపై పత్రికల ద్వారా వివరించవలసిన బాధ్యత ఉందని కోరారు.








విలేకరులతో జరిగిన ఇష్ట గోష్టిలో ఎమ్మెల్యే హావాభావాలు

## 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

చింతపల్లి, మేజర్‌న్యూస్ : తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ సర్పంచులు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం తీదేడు గ్రామంలో ఆరు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీనివాస్ యాదవ్, జితేందర్ రెడ్డి, గ్రామస్తులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులున్నారు.



## నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను మాత్రమే అమ్మాలి

- జిల్లా వ్యవసాయ అధికారి, శ్రీధర్ రెడ్డి

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలంలోని పలు విత్తనాల ఎరువుల పురుగు మందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో సహకార సంఘాలలో, ప్రైవేటు దుకాణాల వద్ద సమృద్ధిగా విత్తనాలు, ఎరువులు ఉన్నాయని లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచి మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయాలని పంట పూర్తయ్యే వరకు బిల్లులను, బస్తాలను దాచి పెట్టుకోవాలని పంటకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది ఉన్నా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు తెలియజేశారు. డీలర్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే అమ్మాలనీ, స్టాక్ రిజిస్టర్‌లను, బిల్‌బుక్‌లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు డీలర్లు రాజేష్, ప్రసాద్, రామ్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది శ్రీనివాస్, బసవయ్య పాల్గొన్నారు.



# విశ్వకర్మ లోన్ తీసుకున్న వారిని సందర్శించిన పి.డి.



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ మెప్మా విభాగంలో మహిళా సంఘాలలో బ్యాంకు లింకేజీ పీఎం విశ్వకర్మ లోన్ తీసుకొని యూనిట్ ఏర్పాటు చేసుకున్న వారి దగ్గరికి ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా కోటేశ్వరరావు సందర్శించడం జరిగినది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మీరు తయారు చేసే ఉత్పత్తుల పైన వారి షాపు పేరు వారి యొక్క బ్రాండ్ ఉండే విధంగా స్టిక్కర్స్, ప్యాకింగ్ అమర్చుకోవాలని, ఇదేవిధంగా ఇంకా వారి యొక్క యూనిట్ బలోపేతనం కావడానికి జిల్లా కలెక్టర్ చే మాట్లాడి ఇంకా నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇప్పించి వారి యొక్క బలోపేతానికి సహాయపడతానని తెలియజేయడం జరిగినది. ఇందులో భాగంగా మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓ వెంకటేశ్వర్లు, సతీష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జిన్నాయి చింతలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం జిన్నాయచింత గ్రామంలో మాజీ జడ్పిటిసి గాలి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వీటీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భూతం తిరుపతి, పిఏసిఎస్ డైరెక్టర్ అర్జున్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కట్టేబోయిన వెంకటయ్య, యసాల సుజాత మాజి ఉప సర్పచ్ పొనిగోటి నర్సింహ రావు, సుందర్ రావు మాజి వార్డు సభ్యులు వడ్లమాల చిన్న యాదయ్య, వడ్లమాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో జన్మదిన వేడుకలు

కోదాడ, మేజర్‌న్యూస్ : సీనియర్ జర్నలిస్టు బంక వెంకటరత్నం జన్మదిన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరత్నాన్ని సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కారంగుల అంజి గౌడ్, పలు జర్నలిస్టులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎస్సీ బాలుర వసతి గృహంలో వసతులు కరువు

## – ఇష్టానుసారంగా వార్డెన్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదు






గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ హాస్టళ్లల్లో చదువు మీ ఇంటికి వెలుగు అందరూ చదవాలి అందరూ ఎదగాలి అని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం (ఎస్సీ) మండలంలోని గడ్డిపల్లిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. విద్యార్థులకు కనీసం టాయిలెట్స్ ఉన్నాయి కానీ వాటిల్లో మాత్రం పాత సామాన్లు నింపి ఉన్నాయి.విద్యార్థులు పడుకోవడానికి రూమ్స్ శుభ్రంగా లేక విద్యార్థులు వరండాలలో పడుకుంటున్నారు.వార్డెన్ వారి ఇష్టానుసారంగా వస్తారు.వారానికి ఒకసారి వస్తారని విద్యార్థులు చెబుతున్నారు.హాస్టల్‌లో ఉండవలసిన వార్డెన్ మాత్రం సూర్యాపేటలో ఉంటున్నారు. మరి విద్యార్థులను చూసుకునేది మాత్రం వాచ్‌మెన్ మాత్రమే. మాకు దిక్కుదిశ లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ఏమైతున్నాయి మాటల వరకే సరిపోతుందా,పేపర్ మీదనే కనపడుతుందా,షెడ్యూల్ కులాల హాస్టల్ అంటే దయనీయ పరిస్థితి ఉంటుందా అని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందు తున్నారు.ఇకనైన ప్రభుత్వం చొరవ తీసుకుని షెడ్యూల్ కులాల విద్యార్థులకు మంచి వసతులతో పాటు వార్డెన్ అందుబాటులో ఉండి మంచి విద్యను అందించాలని ప్రజలు ప్రభుత్వాన్ని,ఉన్నతాధికారులు వేడుకుంటున్నారు.

# గీత కార్మికులకు సేఫ్టీ కిట్స్ పంపిణీ



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః గౌడ గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణించకుండా ఉండేందుకు గీత కార్మికులకు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కాటయ్య రక్షణ కవచం ( సేఫ్టీ కిట్స్)ను రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గానికి 100 సేఫ్టీ కిట్స్ మంజూరు చేయగా అందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్.లక్ష్మానాయక్,ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డిలు గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్ చేతుల మీదుగా గీత కార్మికులకు సేఫ్టీ కిట్స్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గీత కార్మికుడు కాటమయ్య రక్షణ కవచం కిట్స్‌ను ధరించి తాటిచెట్లను ఎక్కి కల్లుగీతకు వెళ్లాలని తెలియజేశారు.కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి,గోపిరెడ్డి, నాగరాజు, గీత కార్మికులు వల్లపుదాపు శ్రీను,కారింగుల పాండు,చెన్నగానిసైదులు,అయిల అంజయ్య, సత్యనారాయణ, నర్సయ్య, దొంతగాని వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః జూలై 07వ తేదీన 31వ ఎంఆర్‌పిఎస్ ఆవిర్భా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు కణితిప్రశాంత్‌మాదిగ ఎంఆర్‌పిఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని నెమలిపురి గ్రామంలో పద్మశ్రీ మందకష్ణ మాదిగ ఆదేశానుసారం ఎంఆర్‌పిఎస్ కమిటీ నిర్మాణంలో భాగంగా నెమలిపురి ఎంఆర్‌పిఎస్



గ్రామశాఖ అధ్యక్షుడు రుద్రపొంగు నవీన్,గ్రామ ఉపాధ్యక్షులు కొమ్ము ముత్యాలరావు మాదిగల అధ్యక్షతన ఎంఆర్‌పిఎస్ నూతన జెండా దిమ్మె శంకుస్థాపన కార్యక్రమంలో ప్రశాంత్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మందకష్ణమాదిగ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్నామన్నారు . కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రుద్రపొంగు రమేష్,సాయిబాబా,వెంకటకృష్ణ, జోసెఫ్,కొమ్ము లక్ష్మీ నారాయణ, సురేష్, శ్రీను, గురవయ్య,ముక్కంటి, గోపాలకృష్ణ,గోపి, బ్రహ్మం, వెంకటేశ్వర్లు మాదిగలు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి

# మళ్ళీ నేరాలకు పాల్పడితే మూల్యం చెల్లించాల్సిందే ః జిల్లా ఎస్పీ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడితే పూచి నగదు చెల్లించాల్సిందేనని జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరిం చారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారిని, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిని, శాంతిభద్రతలకు విఘూతం కలిగించే వారిని, సస్పెక్ట్ షీటర్స్‌ను, రౌడీ షీటర్స్, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని మళ్లీ నేరాలు చేయకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో వారు సత్ర్పవర్తనగా ఉండడానికి గాను మండల మేజిస్ట్రేట్ వద్ద 6 నెలలు లేదా సంవత్సర కాలానికి పూచికత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందని వివరించారు. పౌరుల సత్ర్పవర్తన కోసం పోలీసు శాఖ బైండోవర్ అనే నిబంధనను అమలు చేస్తుందని తెలిపారు. నిబంధనను ఎవరైనా ఉల్లంఘించి బైండోవర్ కాలపరిమితిలో ఉండి నేరాలకు పాల్పడితే అలాంటి వారు బైండోవర్ సమయంలో ఎంత మొత్తానికి పూచికత్తులు చేయబడుతారో ఆ డబ్బును మండల మేజిస్ట్రేట్ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ ఖాతా నందు జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత మార్చి నెలలో మిర్యాల గ్రామంలో జరిగిన హత్య కేసులో ప్రధాన నింధితులైన ఏ1 కనకటి వెంకన్న అలియాస్ వెంకటేశ్వర్లు, ఏ2 కనకటి శ్రావణ్ వీరిద్దరూ ఈ హత్య జరగడానికి ముందు గ్రామంలో ఉన్న తగాదాల విషయమై 9 నెలల క్రితం 1 సంవత్సర కాలానికి నూతనకల్ తహశీల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. వీరు ఇద్దరూ బైండోవర్ కాలపరిమితి ఉండగానే హత్యానేరానికి పాల్పడ్డారు, బైండోవర్ నిబంధనల ప్రకారం వీరు ఒక్కొక్కరు రూ.1 లక్ష రూపాయలకు పూచికత్తులు ఉంచారన్నారు. ఈ నిబంధనల ప్రకారం మండల మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు ఈ రోజున (శుక్రవారం) ఇద్దరు నింధితులచే ప్రభుత్వ ఖాతా నందు ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయలు చొప్పున జమ చేయించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ఇద్దరు హత్య కేసులో పిడి యాక్ట్ నమోదు చేయబడి సెంట్రల్ జైల్లో శిక్షను అనుభవిస్తున్నారని వివరించారు. బైండోవర్ నిబంధన ఉల్లంఘించిచితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పదని హెచ్చరించారు.

# దేవాలయంలో ఘనంగా గోపూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని బూరుగడ్డలోని శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయ నందు శుక్రవారం గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్‌చార్యులు, మధుసూధనచార్యులు గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ములుగు భాస్కర్ వీణా, గింజల నరేందర్‌రెడ్డివాసంతి, మంత్రిప్రగడ గిరిజాకుమారివిశ్వామిత్ర,కుమ్మరికుంట్ల వెంకట్ నారాయణలక్ష్మీ, కేసరి దేవేంద్రచారి అరుణ, జూలకంటి ఉపేందర్‌మమత, మంచాల శ్రీధర్ కవిత,ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,ధర్మకర్తలు అంజయ్య, హరీష్,కవిత,నరసింహారావు,కృష్ణప్రసాద్,హనుమంతరావు, గోపాలం,సురభి సైదులు పాల్గొన్నారు.

# ప్రజల్లో నమ్మకం కలిగేలా ప్రతి ప్రభుత్వ డాక్టరు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- ఆసుపత్రికి వచ్చిన ఏ గర్భిణీ స్త్రీని కూడా ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేయొద్దు**

**- పేద ప్రజలకు విద్య వైద్యం అనేవి రెండు కండ్ల లాంటివి**

**- అరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజల్లో నమ్మకం కలిగేలా ప్రతి ప్రభుత్వ డాక్టరు నాణ్యమైన వైద్యాన్ని అందించాలనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో ఉన్న పీహెచ్సీలలో 75 శాతం నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలనీ సిబ్బందికి సూచించారు. పీహెచ్సీలు సబ్ సెంటర్ల ద్వారా పబ్లిక్ హెల్త్ పై ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు అయినా సరే ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజల జేబులు లూటీ చేస్తున్నారనీ అవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది, ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించే బాధ్యత మీదన్నారు. అన్ని మండల కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికరించుకోవాలన్నారు. చౌటుప్పల్ ఆసుపత్రిలో పేషంట్లపై డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంపై యాదాద్రి డి.సి.హెచ్.ఎస్ కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి నుండి ప్రతినెల వైద్య శాఖ పై సమీక్ష నిర్వహిస్తానని, వచ్చే నెల నిర్వహించే సమీక్షలో పని విధానం పై మార్పు రావాలన్నారు. భవిష్యత్తులో ప్రతి వ్యక్తి హెల్త్ ట్రాక్ రికార్డు నమోదు చేయాలని ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేలా ప్రయత్నిస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్ఓ మనోహర్, నల్గొండ డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, దేవరకొండ ఇన్చార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ కళ్యాణ చక్రవర్తి, చౌటుప్పల్ డిప్యూటీ డిఎంహెచ్వో యశోద, వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్లు, ఎమ్ఎల్హెచ్పిఎస్‌లు, వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.శ్రీనివాస్




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసఫ్ ఖాన్ బదిలీ పై హైదరాబాద్ వెళ్లగా ఆయన స్థానంలో శుక్రవారం జి.శ్రీనివాస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్య క్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాం సులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 15,54,417.

# భువనగిరి మున్సిపల్ సమీక్ష సమావేశం

**- అదనపు కలెక్టర్ భాస్కర రావు**

*భువనగిరి జిల్లా బ్యూరో*

భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారి భాస్కర రావు మున్సిపల్ అధికారులతో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమీక్ష సమావేశంలో ముఖ్యంగా వార్డు అధికారులందరికీ వారి యొక్క ఉద్యోగ బాధ్యతలను వివరిస్తూ వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. వార్డు అధికారి తప్పనిసరిగా ప్రతిరోజు వార్డుల యందు ఉదయం, సాయంత్రం సందర్శించాలని, ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని, ప్రతి వార్డు యందు వార్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా అనగా నీటి సమస్య, వీధిలైట్ల సమస్య, శానిటేషన్ సమస్య, మరణ లేదా జనన ధ్రువీకరణ పత్రాల కొరకు, ఇంటి పన్ను విధింపు, మ్యుటెషన్, భవన నిర్మాణం అనుమతులు, వృత్తి వ్యాపార లైసెన్సులు, వాణిజ్యపరమైన పన్నులు, ఆస్తిపన్ను నీటిపన్ను మరియు ఇతర పన్ను వసూళ్లు మొదలగు పనులన్నీ కూడా వార్డు అధికారి అందుబాటులో యుండి ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఆ తదుపరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి వార్డుల వారీగా యొక్క నిర్మాణ పురోగతిపై సమీక్షించడం జరిగింది. ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల రాజస్వ అధికారి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వెంటనే ప్రారంభించాలి : డివైఎఫ్ఐ

*భువనగిరి జిల్లా బ్యూరో*




యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ సమీకృత మార్కె ట్‌ను వెంటనే ప్రారంభించి వ్యాపారం చేసుకునే వారికి ఉపయోగంలోకి తీసుకురావాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎండి సలీం అన్నారు. శుక్రవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న సమీకృత మార్కెట్ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక వ్యాపారస్తుల కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించడం జరిగింది. ఎన్నికల నోటిఫి కేషన్ రాగానే అట్టి నిర్మాణాన్ని పెండింగ్లో పెట్టి పూర్తి చేయలేక పోవడం వల్ల ఉపయోగంలోకి రాలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వం మీద పనులు నిర్వహించి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయకుండా దానిని ఉపయోగించి తీసుకురాకుండా జాప్యం చేస్తున్నది. అనేకమంది చిరు వ్యాపారస్తులు రోడ్లమీద, వ్యాపారాలు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నారు జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఉన్న ఉపయోగం లేకపోవడం పాలక ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నది. ఇతర నియోజకవర్గ కేంద్రాల్లో ఇప్పటికే ఇండి కేటర్ మార్కెట్లో ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకొచ్చారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న మార్కెట్ను ప్రారంభించడానికి నాయకులకు ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటో అని ప్రశ్నించారు. వెంటనే స్థానిక శాసనస భ్యులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకురావా లని లేనియెడల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, నరేష్, సాజిద్, సోహెల్, సయ్యద్ అమన్ పాల్గొన్నారు.

# శ్రీ రాందేవ్ బాబాని కలిసిన సేవ్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ విజయ రామ్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : శుక్రవారం విజయవాడకు వచ్చిన శ్రీ రామ్‌దేవ్ బాబాని కలిసి రైతు సంక్షేమం కోసం దేశీ విత్తనాలతో, గో ఆధారిత వ్యవసాయంతో పండిన పంటలను, గోశాలల అభివృద్ధి కోసం, గో ఉత్పత్తులను పతంజలి సంస్థ ద్వారా ప్రజలకు అందించాలని విజ్ఞప్తి చేసి, కొన్ని నమూనాలను శ్రీ రామ్‌దేవ్ బాబాకు సేవ్ ఫౌండేషన్ ఛైర్మన్ విజయ్ రామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యుగ తులసి ఫౌండేషన్ ఛైర్మన్ కె.శివ కుమార్, శ్రీ సాయి సన్నిధి చింతపల్లి టెంపుల్ చైర్మన్ మంచికంటే ధనుంజయ, కుప్పా శ్రీనివాస్ ప్రసాద్, శ్రీ చంద్ర స్వామి, రమేష్ బృందం ఉన్నారు.

